కింది వచనం చదివి 36 నుండి 40 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

పిల్లలు అర్థం చేసుకోవడానికి వీలుగా, తేలికగా ఉండే పుస్తకాలు మాత్రమే బిగ్గరగా చదవడానికి ఎంచుకోవాలని అనుకోవలసిన పనిలేదు. మనకు చాలా ఇష్టమైన పుస్తకాలను ఆనందంతో, భావ వ్యక్తీకరణతో చదువుతున్నపుడు పిల్లలు వినడానికి ఇష్టపడతారు. చదువుతున్న విషయం అర్థం కాకపోయినప్పటికీ కనీసం కొంతసేపైనా వింటారు. పెద్దవాళ్ళు మాట్లాడుతున్నపుడు పిల్లలకు అందులో విషయం ఎక్కువ భాగం అర్థం కాకపాయినప్పటికి ఏ మాత్రం తెలియకపోయినప్పటికీ వినాలని వారు కోరుకోవడం అందరికీ తెలిసిందే. అటువంటప్పుడు వారికి అర్థం కాని విషయం చదివినందువల్ల ఇబ్బందేమీ ఉండదు. ఒకసారి నేను ఒకటో తరగతి పిల్లలకు పాఠాలు చెపుతున్నప్పుడు వారు అలవాటు పడిన తేలికైన కథలు కాకుండా కొద్దిగా కష్టమైనది బిగ్గరగా చదివి వినిపించే ప్రయత్నం చేశాను. ఎ.జె. చర్చ్ రాసిన 'ది ఒడిస్సీ ఫర్ బాయిస్ అండ్ గర్ల్స్' అనే పుస్తకం ఎంచుకున్నాను నేను చిన్నతనంలో ఈ పుస్తకం అంటే ఇష్టపడేవాడిని కాని ఒకటో తరగతి వారికి చాలా కష్టమని, వారికి అర్థం కాదని చాలా మంది టీచర్లు భావిస్తారు. కాని ఒకటో తరగతి పిల్లలు చాలా ఇష్టపడతారు. ఆ తరువాత కూడా ఈ పుస్తకం చదివి వినిపించమని కోరేవారు -జాన్‌హోల్ట్

36. పిల్లలు ఇష్టపడేవి-

1) అర్థం చేసుకోవడానికి వీలైన పుస్తకాలు

2) ఆనందంతో , భావవ్యక్తీకరణతో చదివే పుస్తకాలు వినడం

3) అర్థం కాని విషయాలు చదవడం

4) అర్థం చేసుకోవడానికి వీలుపడని పుస్తకాలు

37. ఈ వ్యాసకర్తకు ఇష్టమైన పుస్తకం

1) ఎ.జె చర్చ్ ఆత్మకథ 2) జాన్ హోల్ట్ రచన

3) ది ఒడిస్సీ ఫర్ బాయిస్ అండ్ గర్ల్స్4) ఎ.జె చర్చి చరిత్ర

38. చాలామంది టీచర్ల భావన

1) ఒకటో తరగతి పిల్లలు వినడం ఇష్టపడరు

2) ఒకటో తరగతి పిల్లలకు కొన్ని పుస్తకాలు అర్థం కావు

3) ఒకటో తరగతి పిల్లలకు 'ది ఒడిస్సీ ఫర్ బాయిస్ అండ్ గర్ల్స్' పుస్తకం అర్థం కావడం చాలా కష్టం

4) ఒకటో తరగతి పిల్లలు పుస్తకాలు చదవమంటారు

39. పిల్లలు -

1) అర్థం చేసుకోవాలనుకుంటారు 2) ఎట్లా చదివినా వింటారు

3) బిగ్గరగా చదవడం ఇష్టపడరు

4) అర్థం కాకపోయినప్పటికీ వినడం కోరుకుంటారు

40. ఈ వ్యాసంలోని విషయం

1) రచయిత పఠనాశక్తిని ప్రకటిస్తున్నది

2) టీచర్ల నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్నది

3) పిల్లల శ్రవణాశక్తిని గురించి చెపుతున్నది

4) పిల్లల ఆటపాటలను తెల్పుతున్నది

LIVEWORKSHEETS